# అచ్చమ్మ తల్లిని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

- ఎమ్మెల్యేలకు గజమాలతో ఘనసన్మానం చేసిన ఆలయ కమిటీ సభ్యులు



**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** కొరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్. ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భారీ గజమాలతో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటిని పలువురు ప్రముఖులను శాలువా దండలతో గజమాలతో భారీగా సన్మానించారు. తొలిత ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ఈరోజు రాత్రి 7.00గంటలకు గాలాయగూడెం గ్రామంలోని వేంచేసి ఉన్నటువంటి శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి 68 వ వార్షికోత్సవ మహోత్సవముల సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి దర్శనార్థం విచ్చేయుచున్నారు, దర్శనం చేసుకున్న తర్వాత ఆలయ కమిటీ వారు వేలాది మంది భక్తుల సమక్షంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి భారీ గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసేన బిజెపి నాయకులు %ం% కార్యకర్తలు పాల్గొన్నారు



# నవభూమి

## జిల్లా అనుబంధం

10 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in



2

# వైసిపి ఆవిర్భావం నుంచి పని చేసిన ఆలూరు

- వైసిపి అధినేత వై యస్ జగన్మోహన్ రెడ్డితో ఆలూరు కుటుంబానికి సన్నిహిత సంబంధాలు
- 2019లో జిల్లాలో 46 వేల 500 మెజార్టీతో విజయం సాధించిన పద్మావతి
- కాంగ్రెస్ పార్టీలో మూడుసార్లు పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయి ?
- 2014లో తక్కువ మెజార్టీతో టిడిపి అభ్యర్థి విజయం
- 2024లో తక్కువ మెజార్టీతో ఓడిన వైసీపీ అభ్యర్థి
- సాకే శైలజా నాథ్‌కు క్యాడర్ ఉందా ?






**అనంతపురం ఫిబ్రవరి 09 నవభూమి** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నారు. 2011 నుంచి నేటి వరకు ఆలూరు సాంబశివారెడ్డి వారి కుటుంబం పార్టీ కోసం పని చేస్తూ ఉన్నారు. 2011 నుంచి 2019 వరకు ప్రతిపక్షంలో ఉన్న జొన్నలగడ్డ పద్మావతి వైసిపి సమన్వయ కర్తగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం శింగనమల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ బలోపేతం కోసం ఎన్నోమార్లు పాదయాత్ర కూడా చేసినట్లు తెలుస్తోంది. 2014 తెలుగుదేశం పార్టీ తరపున యామిని బాల పోటీ చేయగా వైసిపి పార్టీ నుంచి జొన్నలగడ్డ పద్మావతి పోటీ చేసిన విషయం తెలిసిందే. 2014లో తక్కువ మెజార్టీతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. కేవలం 3500 మెజార్టీతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్రంలో టిడిపి గాలి ఉన్నప్పటికీ కేవలం 3500 ఓట్లతో వైసిపి అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ నియోజవర్గంలో ప్రతిపక్షంలో ఉన్న జొన్నలగడ్డ పద్మావతి ఓటమి చెందిన ఎటువంటి నిరాశ చెందకుండా పార్టీ కార్యక్రమాలు సాగిస్తూ శింగనమల లో నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ అధికార పక్షం వైఫల్యాలను ఎండ గడుతూ ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో 2019లో వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికల బరిలోకి దిగి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ పై 46వేల 500 మెజార్టీతో విజయం సాధించి అనంతపురం జిల్లాలో రికార్డు స్థాయిలో మెజార్టీ సాధించారు. 2019లో అనంతపురం జిల్లాలో హైయెస్ట్ మెజార్టీ సాధించిన వారిలో జొన్నల గడ్డ పద్మావతి, గుంతకల్ కు చెందిన వెంకట్రామిరెడ్డిలు ఉన్నట్లు తెలుస్తోంది. 2024లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి 175 సీట్లకు 164 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 11 స్థానాలు వైసీపీకి వచ్చిన విషయం తెలిసిందే. అనంతపూర్ జిల్లాలో శింగనమల నుంచి వైసిపి తరఫున వీరాంజనేయులు పోటీ చేయగా టిడిపి కూటమి తరపున బండారు శ్రావణి శ్రీ బరిలో నిలిచారు. అయితే రాష్ట్రంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఎన్డీఏ కూటమి వేవ్ ఉన్నా కూటమి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ 8000 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు తెలుస్తోంది. వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు గెలుపు కోసం అహర్నిశలు వైసీపీ నేతలు సాంబ, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పనిచేసిన ఎన్డీఏ కూటమి వేవ్ ఉండడంతో బండారు శ్రావణి శ్రీ విజయం సాధించారు. అయినప్పటికీ టిడిపి అభ్యర్థి మెజార్టీ తగ్గించడంలో ఆలూరు కుటుంబం అహర్నిశలు కృషి చేసినట్లు తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున మూడుమార్లు పోటీ చేసిన మాజీ మంత్రి శైలజ నాథ్ కు ప్రతి ఎన్నికల్లో 5 వేల లోపే ఓట్లు వచ్చినట్లు గణంకాలు ద్వారా తెలుస్తోంది. అదే కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు 2014లో కాంగ్రెస్ పార్టీ తరపున పెనుకొండ నుంచి పోటీ చేస్తే 16 వేల పైచిలుకు ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే 2019లో కాంగ్రెస్ పార్టీ తరపున కళ్యాణ దుర్గం లో పోటీ చేస్తే దాదాపు 30 వేల పైచిలుకు ఓట్లు సాధించినట్లు తెలుస్తోంది. మరి కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల వైసీపీలోకి చేరిన సాకే శైలజా నాథ్ కు పార్టీ నుంచి గుర్తింపు ఉంటుంది తప్ప తనకు వ్యక్తిగత ఇమేజ్ లేదని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు.



## భీమ నాగలింగేశ్వర స్వామికి అలంకరణ అలంకరణ చేయించిన

### గాలాయగూడెం యువనేత తోట అశోక్ కుమార్





**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** మండలంలోని గాలాయగూడెం గ్రామంలో అత్యంత పవిత్రమైన శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం గాలయగుడెం గ్రామానికి చెందిన ప్రముఖ యువ నేత తోట అశోక్ కుమార్. సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు తోట అచ్చియ్య ల సహకారంతో శివలింగానికి రకరకాల ప్రత్యేక పూలతో ప్రత్యేక అలంకరణ చేయించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

## హైజంప్‌లో గోల్డ్ మోడల్ సాధించిన ఎం కృష్ణారావు. 800 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన పద్మ జయలక్ష్మి



**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో దెందులూరు నియోజకవర్గం వ్యాయామ ఉపాధ్యాయులు తమ ప్రతిభను చాటారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న ఎం కృష్ణారావు. పెదపాడు మండలం కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న పద్మా జయలక్ష్మి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈనెల అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియం ఆవరణలో ఈనెల 8 9వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ స్పోర్ట్ మీట్ లో పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న ఎం కృష్ణారావు హైజంప్ త్రిబుల్ జంప్ లో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పీడీ పద్మ జయలక్ష్మి అత్యంత ప్రతిభ కనబరిచి హై జంప్ పాటు 800 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ స్పోర్ట్స్ స్టేట్ కార్యదర్శి చేతుల మీదగా గోల్డ్ మోడలను వీరు తీసుకున్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు ఉపాధ్యాయులు క్రీడాకారులు అభినందించారు





### తపన సంస్థల అధినేత భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి

# చౌదరికి ఘనసన్మానం







**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** విద్య వైద్యం మౌళివస్తులు కల్పనతో పాటు దేవాలయ అభివృద్ధికి తపన స్వచ్ఛంద సంస్థల ద్వారా చేస్తున్న సహకారం ప్రజలు మరువలేరని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం మండలంలోని గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన తపన స్వచ్ఛంద సంస్థల చైర్మన్ . గారపాటి సీతారామాంజనేయ చౌదరి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్. భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య వెంకటకృష్ణ. దెందులూరు మండల అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్ తో కలిసి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని వారు ఈ సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి )ని అచ్చమ్మ పేరంటాల తల్లి ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .తధానంతరం కమిటీ వారు చౌదరి ని ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు చౌటపల్లి. విక్రమ్ కిషోర్ . ఏలూరు జిల్లా పార్లమెంట్ కన్వీనర్ కె కృష్ణ ప్రసాద్. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి ఉండవల్లి వెంకట్రావు .రాష్ట్ర %ంఎ% మోర్చా కార్యదర్శి పింగుల నాగ మోహన్ మండల అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్ . ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుజ్జుల బాబురావు . తోట సీతారామాంజనేయులు.జోస్యుల చంద్రశేఖర్ పెనుబోయిన రమేష్ ఉత్సవాలలో పాల్గొన్నారు

### టీడీపీ తీర్థం పుచ్చుకున్న

# వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్లు

◆ **వైఎస్ఆర్సీపీకి ఆత్మకూరులో భారీ గండి**

**ఆత్మకూరు ఫిబ్రవరి 8 నవభూమి** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరుకి చెందిన నలుగురు మునిసిపల్ కౌన్సిలర్లు వైసీపీ నుండి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ఆత్మకూరులో వైఎస్ఆర్ సీపీ కి భారీ గండి పడింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు ఆదివారం నిర్వహించారు. రాష్ట్రంలోని నలుగురు మంత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా పురస్కరించుకొని ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ర రెడ్డి 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రుల సమక్షం లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్ లు 1వ వార్థు కౌన్సిలర్ మొలబంటి రాజశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ శివకోటరెడ్డి,5వ వార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, 14వ వార్డు కౌన్సిలర్ పెంచలయ్య యాదవ్ లు మంత్రుల సమక్షం లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి టీడీపీ మంత్రులు పార్టీ కండువాలు,శాలువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమము లో ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గోన్నారు.





# నెమలి పింఛాల అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి



**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల 6వ రోజు సందర్భముగా అమ్మవారు ప్రత్యేక మయూర (నెమలి ఫించముల తో) అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లో నే గొప్ప పేరు ప్రఖ్యాతిగా%శీ%చిన వైజాగ్ వారి రోషన్ లాల్ ఆర్కెస్ట్రా తో కలిసి ప్రముఖ సినీ గాయని లక్ష్మీ గాయత్రి (భీమ్లా నాయక్, అఖండ) గొప్ప సినీ సంగీత విభావరి ఏర్పాటు చేయడంతో భక్తులు యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వందలాదిమంది సాంస్కృతి కార్యక్రమాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ సినీ గాయని లక్ష్మీ గణపతిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# విశ్వం ఎడ్యుటెక్ విజయవాడలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మాథ్స్ స్టేట్ లెవెల్

## కాంపిటీషన్లో శ్రీ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** భీమడోలు మండలం గుండుగోల గ్రామంలోని శ్రీ విద్యాలయ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తూనే గేమ్స్ లో సైతం అత్యంత నైపుణ్యం పొందేలా సెక్షన్ అందిస్తున్నామని శ్రీ విద్యాలయ యాజమాన్యం తెలిపింది. మన శ్రీ విద్యాలయ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న గుండుగొలను గ్రామం,లిపూళ్ల వీధికి చెందిన ముసలిలి లిశివ నాగరాజు లికుమారుడు ముస భాను కిషోర్ తృతీయ స్థానంలోలి లివిజయం సాధించాడని ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుండి వివిధ స్కూల్లకు సంబంధించిన దాదాపు 700 మంది విద్యార్థులు డిస్టిక్ లెవెల్ లో సెలెక్ట్ అయ్యి స్టేట్ లెవెల్ లో పోటీ పడగా మన శ్రీ విద్యాలయ విద్యార్థి తృతీయ స్థానంలో గెలుపొందడం జరిగిందని ముసలి భాను కిషోర్ కి, అతనికి అబాకస్ లో శిక్షణ ఇచ్చిన శ్రీ విద్యాలయ టీచర్ అలైఖ్య కి అభినందనలు తెలిపారు




# కోసిగి మండలంలో దొంగల రూటే సపరేటు

- ఉండిని పగలగొట్టి నగదును దోచుకెళ్లిన దొంగలు



**కోసిగి.ఫిబ్రవరి9 (నవభూమి)** ఇప్పటివరకు కోసిగి లోకాని, మండలంలో కానీ మారెమ్మ అవ్వ, దేవర పండగకు తెచ్చిన గొర్రె పొట్టేళ్లను, పెంపుడు జంతువులను, ఇళ్లపై పడి దొంగతనం చేసిన సంఘటనలు ఎన్నో జరిగాయి.అయితే కోసిగి మండల పరిధిలోని,బొంపల్లి ఎదొడ్డి బెళగల్ , గ్రామాల మధ్య, వెలసినటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో చొరబడి హుండీ నీ పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులను దోచుకెళ్లిన సంఘటన జరగటం మొదలవ్వడంతో గ్రామాల ప్రజల్లో ఆందోళన మొదలైంది.కాగా బొంపల్లి గ్రామస్తులు ఆదివారం ఉదయం పెద్దలు, చిన్నన్న, నరసింహులు,త్యాగరాజు హుసేని, హెూలీ సాహెబ్, ఓబ్లేశులు, ఆలయానికి వెళ్లి చూడగా హుండీని, గుణపాలతో దుండగులు పగలగొట్టి హుండీలో ఉన్న 20వేల రూపాయల వరకు భక్తులు కానుకలుగా వేసిన డబ్బును దోచుకెళ్లినట్టు వారు తెలిపారు.అయితే ఐదు సంవత్సరాల క్రితం నిత్యం బొంపల్లి, దొడ్డి బెళగల్ గ్రామాల మధ్య రోడ్డుపై వాహనాలు యాక్సిడెంట్లకు గురి అయ్యేవి, అయితే గ్రామస్తులు అక్కడ ఒక అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు. అప్పటినుండి వాహనాల యాక్సిడెంట్లు తగ్గాయని, గ్రామస్తులు తెలిపారు. కాగా 2 సంవత్సరాల వరకు ఆలయం నిత్యం పూజలు అందుకుంటూనే ఉంది..అలాగే భక్తుల హుండీలో కానుకలుగా డబ్బులు వేస్తూనే ఉండేవారు. అయితే గత 3 సంవత్సరాల నుండి శ్రీ హనుమాన్ జయంతి సమీపంలో ప్రతి సంవత్సరం హుండీనీ ఇలా పగలగొట్టి దుండగులు డబ్బులను ఎత్తుకెళ్తున్నారని, గ్రామస్తులు తెలిపారు.

# ఆత్మకూరు అభివృద్ధే టిడిపి ధ్యేయం

- ఆత్మకూరులో ఎటుచూసినా పండగ వాతావరణం-పట్టణమంతా "ఆనం"దమయం
- దశాబ్దకాలం తరువాత ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులు
- ఆత్మకూరులో మళ్లీ మొదలైన "ఆనం" మార్కు అభివృద్ధి
- టిడ్కో ఆవరణంలో రామాలయానికి భూమిపూజ
- మంత్రి ఆనం నారాయణరెడ్డి







**ఆత్మకూరు ఫిబ్రవరి 9 నవభూమి** ఆత్మకూరు నియోజకవర్గం ను ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు మంత్రులు ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఆత్మకూరుకు కదిలివచ్చిన మంత్రివర్యులు పొంగూరు నారాయణ, ఎం డి ఫరూక్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.మంగళకర వాయిద్యాలు కోలాట నృత్యాలతో మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేని కలిసిన గాలాయగూడెం వైయస్సార్ యువనేత తోట అశోక్‌కుమార్

**దెందులూరు ఫిబ్రవరి 9 నవభూమి** వై యస్ ఆర్ జగన్మోహన్ రెడ్డి. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిల ఆధ్వర్యంలో దెందులూరు నియోజవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి మరింత బలోపేతం అవుతుందని గాలాయిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత తోట అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం లండన్ నుండి దెందులూరు నియోజకవర్గానికి వచ్చిన దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో పార్టీ పరిస్థితులను అబ్బాయి చౌదరికి అశోక్ కుమార్ వివరించారు. అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు గురిచేసిన తామంతా పార్టీకి సైనికుల్లా పనిచేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేస్తామని అబ్బాయి చౌదరికి అశోక్ కుమార్ హామీ ఇచ్చారు. ఆయన వెంట గాలాయగూడెం మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు తోట అచ్చియ్య. పెద్ది శెట్టి బసవయ్య. పలువురు వైఎస్ఆర్ నాయకులు ఉన్నారు



## నేటి నుండి సిద్ధరూడ స్వామి మఠంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు



**కోసిగి.ఫిబ్రవరి9 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని, సద్గురు ఆరూఢ జ్యోతి శాంతాశ్రమం నందు తొమ్మిదవ వార్షికోత్సవం జాతర నేటి నుండి మూడు రోజులు పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిద్ధరూఢ శాంతాశ్రమం కమిటీ సభ్యులు తెలిపారు.మండల కేంద్రంలోని వెలిసిన సిద్ధారూఢ స్వామి మఠంలో జ్ఞాన దాసోహ కార్యక్రమానికి హుబ్బళ్లీ మఠం పీఠాధిపతి అభినవ సిద్ధారుడ స్వామి, గవిమఠ కరిబసవ రాజేంద్రస్వామి, హల్వి మహంతేష్ స్వామి,ఆర్లభండ మఠం గురుస్వామి, మరియు కర్ణాటక, ఆంధ్ర, ప్రసిద్ధి గాంచిన మఠలకు చెందిన పీఠాధిపతులు ఉపన్యాస కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు.కావున సదభక్తులు,ప్రజలు హాజరై ,జయప్రదం చేయాలని వారు కోరారు.

## బాధితులకు 10,వేలు ఆర్థిక సాయం అందజేసిన రామకృష్ణారెడ్డి



**కోసిగి ఫిబ్రవరి 9(నవభూమి)** మండల కేంద్రమైన మూడో వార్డుకు చెందిన కౌతాలం నాగరాజు పార్వతి దంపతులకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయి నిరాశ్రయులుగా ఉండడంతో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆయన సోదరులు రామకృష్ణారెడ్డి బాధితులకు ఆదివారం నాడు 10వేలు రూపాయలు ఆర్థిక సాయంతో పాటు వారికి నిత్యవసర సరుకులు బట్టలు అందజేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి బాధితులకు నష్ట పరిహారం వచ్చే విధంగా అన్ని రకాలుగా కృషి చేస్తామని అలాగే ప్రభుత్వం నుండి ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు అసయ సకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి నాడిగేని అయ్యన్న చిన్న తాయన్న గవి గట్టు వీరయ్య గుండాల వీరయ్య సొట్టయ్య లక్ష్మయ్య బాలరాజు భీమరాయుడు పాల్గొన్నారు

## వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలి

**కోసిగి ఫిబ్రవరి9(నవభూమి)**వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకుల కలను వెంటనే నెరవేర్చాలని కోసిగి గ్రామానికి చెందిన వాల్మీకి నాయకులు వక్రాణి.వెంకటేశ్వర్లు , జక్కనిగేని.వెంకటేశ్వర్లు , హొలగుంద.కోసిగయ్యలు కోరారు. దశాబ్దాల కల అయిన బోయ వాల్మీకులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వలాభం కోసం వాడుకుని తమ ఓట్లతో గద్దెనెక్కుతూ ఇంతవరకు హామీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తీర్మానాలు చేయడం తప్ప పార్లమెంటులో ఆమోదం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం అయిన బిజెపితో ఒత్తిడి తెచ్చి కూటమి ప్రభుత్వంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేసి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ వాల్మీకులకు ఎస్టీ జాబితా విషయమై పార్లమెంటులో ఆమోదం తెలపాలని కోరారు. చంద్రబాబు నాయుడు , నరేంద్ర మోడీ అనుకుంటే వాల్మీకుల కల నెరవేరుతుందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితా కేటాయిస్తే ఎంతోమంది నిరుద్యోగులకు , వాల్మీకి కులస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు రాముడు , గోవిందు , తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులందరూ కష్టపడి చదవాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి

- చదువుతోపాటు విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం
- విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
- వివేకానంద విద్యా సంస్థలు దినదినాభివృద్ధి చెందాలి
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి











**నెల్లూరు,ఫిబ్రవరి 9,(నవభూమి)::** సమయం చాలా విలువైందని.. సమయాన్ని వృధా చేయకూడదని.. విద్యార్థులందరూ కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరులోని అనిల్ గార్డెన్స్ లో జరిగిన వివేకానంద విద్యా సంస్థల 28వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిధిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివేకానంద విద్యా సంస్థల ఫౌండర్స్ రాధాకృష్ణ,ఉషారాణి,డైరెక్టర్లు దినేష్,విష్ణులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివేకానంద విద్యా సంస్థల డైరెక్టర్ దినేష్ గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ వార్షికోత్సవం వేడుకల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితానికి ఒక బలమైన పునాదిని నిర్మించే సమయమన్నారు.జీవనం వేరు జీవితం వేరని రెండిటినీ సమన్వయం చేసుకొంటూ.. విద్యార్థిని,విద్యార్థులు అందరూ ముందుకు సాగాలన్నారు.విజయం అంటే ఒక గమ్యం కాదు నిరంతర ప్రయాణమని సూచించారు.జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే.. నిరంతర అభ్యాసం అవసరమన్నారు.పరాజయానికి భయపడవద్దని అది విజయానికి పునాది లాంటిదన్నారు.ప్రతి విజయం వెనుక ఎన్నో అపజయాలు ఉంటాయన్నారు.వ్యక్తిగత విజయమే కాదు, నలుగురికి సహాయపడే సేవా దృక్పథం అలవర్చు కోవాలన్నారు.ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్న. మీరందరూ సమాజాన్ని మార్చే నాయకులుగా, శాస్త్రవేత్తలుగా,వ్యాపారవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు.ఎప్పటికప్పుడు స్కిల్స్‌ను మెరుగు పరుచుకుంటేనే పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లగలమన్నారు.విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.లక్ష్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వివేకానంద విద్యా సంస్థల విద్యార్థినీ, విద్యార్థులకు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### అమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌కు భారీ

# మెజారిటీతో ఇవ్వబోతున్న ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలంలోని పలు గ్రామాలలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. విలసవిల్లి, భీమనపల్లి, సన్నవిల్లి, గొల్లవిల్లి, ఉప్పలగుప్తం గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని.ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం గెలిపించడమే కాకుండా అమలాపురం నియోజకవర్గం నుండి భారీ మెజారిటీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కానుకగా ఇవ్వాలని ఎమ్మెల్యే ఆనందరావు కూటమి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్ణాటక మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కోసిగి ఫిబ్రవరి 9 (నవభూమి )** కర్ణాటక మైనర్ ఇరిగేషన్ అండ్ సైన్స్ శాఖ మంత్రి ఎన్.ఎస్ బోసు రాజును ఆదివారం కోసిగి దొరల కుటుంబీకులు శ్రీనివాసు రాజు దొర , మంత్రాలయం కాంగ్రెస్ ఇంచార్జ్ మురళి కృష్ణంరాజు దొరలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా , పూలమాలతో సత్కరించారు. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా నుంచి కోసిగి మీదుగా ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి వెళ్లే సమయంలో కలిసినట్లు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ మరియు మంత్రాలయం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచేందుకు కృషి చేయాలనీ పేర్కొన్నారు. మంత్రి రావడంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచూర్ మేయర్ జయన్న , శాంతప్ప ,సతీష్ దొర , అబి , చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ బద్దెపూడి చిన్న సుబ్బయ్య జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరం

**ఉచిత వైద్య శిబిరంలో ఓపి,హెచ్ బిఏవన్ సి టెస్ట్ ఉచితం**

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**ఎస్ ఆర్ క్లినిక్‌ను ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు**

**ఫిజీషియన్,షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సురేంద్ర**



**నెల్లూరు,ఫిబ్రవరి 9,(నవభూమి)::** బద్దెపూడి చిన్న సుబ్బయ్య జ్ఞాపకార్థంగా నెల్లూరు నగరంలోని వేదయపాలెం సెంటర్ దగ్గర ఉన్న ఎస్ ఆర్ క్లినిక్ ఫిజీషియన్,షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బద్దెపూడి సురేంద్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో రోగులకు బిపి,షుగర్ టెస్ట్ లు చెక్ చేసి డాక్టర్ బద్దెపూడి సురేంద్ర సూచనలు సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా ఫిజీషియన్,షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బద్దెపూడి సురేంద్ర మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ బద్దెపూడి చిన్న సుబ్బయ్య జ్ఞాపకార్థంగా ఎస్ ఆర్ క్లినిక్ లో ఉచిత వైద్య శిబిరం ఫిబ్రవరి 9,10వ తేదీలలో రెండు రోజులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ఓపి,హెచ్ బిఏ వన్ సి టెస్ట్ ఉచితంగా నిర్వహించామన్నారు.ఈ క్లినిక్ లో ల్యాబ్,ఈసీజీ పై 50శాతం రాయితీ అందిస్తున్నామన్నారు.ఫిబ్రవరి 10 తేదీ సోమవారం రోజు కూడా ఉచిత వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు.నెల్లూరు నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ క్లినిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన



మంత్రి ఆనం నారాయణరెడ్డి

**ఆత్మకూరు ఫిబ్రవరి 9 నవభూమి** ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ప్రజా పాలన జరుగుతుందని ప్రజల ఆర్థిక అభివృద్ధి పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆత్మకూరులో మంత్రి ఆనం సారథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు...శంకుస్థాపనలు మంత్రులు ఆదివారం చేశారు.ఆత్మకూరులో జడ్పీ నిధులు రూ. 1.70 కోట్లతో నూతన పంచాయతీరాజ్అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన జిల్లా ఇన్ చార్జ్ మంత్రి మహ్మద్ ఫరూక్ చేశారు. అదేవిధంగా ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని , అనంతరం నూతన బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నస్యం మహ్మద్ ఫరూక్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు సందేశం ఇచ్చారు..ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మంత్రులు ముఖాముఖిగా మాట్లాడారు.బాలికలతో కలిసి సహపంక్తి భోజనాలు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నియోజకవర్గస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులను ఉపాధ్యాయులు విద్యార్థులు వార్డెన్లు పాల్గొన్నారు.







## ప్రజలందరికీ అందుబాటులో ఉంటా.. సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తా

- ◆ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జనరల్ సెక్రెటరీగా ఇంతియాజ్
- ◆ ఇంతియాజ్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు,అభిమానులు




**నెల్లూరు,ఫిబ్రవరి 9,(నవభూమి)::** ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మదీనా వాచ్,టైం ల్యాండ్ గ్రూప్ చైర్మన్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జనరల్ సెక్రెటరీ ఇంతియాజ్ పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జనరల్ సెక్రెటరీగా ఇంతియాజ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఏ ఎఫ్ ఆర్ కన్వెన్షన్ హాల్ వరకు బైక్స్, కార్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ హెచ్ ఎం డి ముజాహిద్,చైర్మన్ డాక్టర్ షరాష్ ఫోబి రామన్,జాతీయ ప్రిన్సిపాల్ కార్యదర్శి రోహిత్ పాండేలు పాల్గొని.. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జనరల్ సెక్రెటరీగా ఇంతియాజ్ కి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జనరల్ సెక్రెటరీ ఇంతియాజ్ మాట్లాడుతూ తను చేసిన సేవలకు గుర్తుగా ఈ పదవి వచ్చిందన్నారు.తన ప్రమాణ స్వీకారానికి పాల్గొన్న ముఖ్య అతిథులకు,ప్రముఖులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు నగరంలో త్వరలో కార్యాలయానికి ప్రారంభించి.. ప్రజలకు సేవలు అందించే విధంగా అందుబాటులో ఉంటానన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలకు సేవ చేయడానికి తన వంతు వచ్చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ సుహేయిల్,డాక్టర్ జి ప్రశాంతి, డాక్టర్ మౌలానా షరీఫ్ హుసేని,జె సుమలత,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# శివశక్తి గానుగ నూనెలు ప్రారంభించిన గోసు సుబ్బారావు





**నెల్లూరు,ఫిబ్రవరి 9,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని నవాబుపేట సెంటర్ దగ్గర లింగ బలిజ వీధిలో నూతన శివశక్తి గానుగ నూనెలు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా గాండ్ల,తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోసు సుబ్బారావు,గిద్దలూరు ప్రభాకర్ రావు,తిరుపతి హరగోపాల్,వరికుంట్ల రాజాలు పాల్గొని.. శివశక్తి గానుగ నూనెలు అధినేతలు మోహన్,సాయి, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా శివశక్తి గానుగ నూనెలు షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా శివశక్తి గానుగ నూనెలు అధినేత మోహన్ మాట్లాడుతూ శివశక్తి గానుగ నూనెలు షాపును ప్రారంభానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కొబ్బరి,వేరుశనగ,నువ్వులు 10 కేజీల నుండి గానుక ఆడించబడుతుందని,ఐదు కేజీల పైన కొబ్బరి,వేరుశనగ, నువ్వులు ఆర్డర్ చేసిన వారికి ఉచితంగా హెూమ్ డెలివరీ సదుపాయం ఉందన్నారు.కొబ్బరి,వేరుశనగ,నువ్వులు పిండి తీసుకొని.. అదనపు చార్జీలు లేకుండా స్వచ్ఛమైన నూనె ఆడించి ఇవ్వడం జరుగుతుందన్నారు. శివశక్తి గానుగ నూనెలను ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

# 10న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, ఫిబ్రవరి 09 : నవభూమి** ఈనెల 10వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# మాజీ ఎమ్మెల్యే అబ్బాయి చౌదరికి సమస్యల వినతి

**దెందులూరు. ఫిబ్రవరి 9 నవభూమి** దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బాయి చౌదరికి ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో నడిపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ఎనిమిది నెలలుగా కూటమి ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులును విన్నవించారు. అక్రమ కేసులు పెడుతున్నారని 41 నోటీసులు ఇచ్చి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ శాఖల ఉద్యోగుల శాఖ ల ఉద్యోగుల సైతం పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఇది ఎంతో ఆవేదన కలిగిస్తోంది అన్నారు. గ్రామంలో ఎవరో తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ నీ రాయితో కొడితే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని ఎటువంటి ఆధారాలు లేకుండా వేధింపులు చేస్తున్నారని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యదర్శి స్టాలిన్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు విజయ్ రాజేష్ రవి విష్ణు కుమార్ జోజి శ్రీను వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి సమస్యలపై సుదీర్ఘంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కు కుటుంబానికి తాను అండగా ఉంటానని అబ్బాయి చౌదరి హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్ వైఎస్ఆర్సిపి పెదవేగి మండలం అధ్యక్షులు జానంపేట ప్రసాద్ బాబు పార్టీ జిల్లా కార్యదర్శి మెట్లపల్లి సూరిబాబు సొసైటీ మాజీ అధ్యక్షులు పెనుమాక సుబ్బారావు పెదవేగి మండలంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అబ్బాయి చౌదరిని కలిశారు.





## నిరు పేదలకు ముఖ్యమంత్రి

# సహాయ నిధి ఓ వరం

- కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8 నెలలలో 6సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- సిఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు:: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,ఫిబ్రవరి 9,(నవభూమి)::**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనసున్న ముఖ్యమంత్రి అని వేమిరెడ్డి దంపతులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రశంసించారు.నెల్లూరు నగరంలో మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు 18లక్షల 39వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికి 6 సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశామన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ కు అప్లై చేస్తే.. ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి వుండేదన్నారు. అనారోగ్య పీడితులు సహాయం ఆర్ధించి అప్లై చేసుకున్న వెంటనే మానవతా దృక్పధంతో మంజూరు చేస్తున్న ముఖమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) మరియు ఎల్ ఓ సి లెటర్ ఆఫ్ క్రిడెట్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో 85లక్షల 93 వేల రూపాయల విలువైన చెక్కులు పంపిణి చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్నపలువురు తమను ఆర్ధికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు,టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి,కోడూరు కమలాకర్ రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి,షేక్ జమీర్,ఆవుల వాసు, జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.





## యజ్ఞ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం





**బాపట్ల – నవభూమి :** యజ్ఞ హాస్పటల్ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించామని యజ్ఞ హాస్పటల్ వైద్యులు డాక్టర్ బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్ తెలిపారు.పట్టణంలోని విజయలక్ష్మీపురం రోటరీ క్లబ్‌లో యజ్ఞ హాస్పటల్ స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరంలో రక్తపరీక్షలు,బీపీ,షుగర్,ఈసీజీ,జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ వంటి సేవలను జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సమాజానికి సేవ చేసే జర్నలిస్టుల ఆరోగ్యం కూడా ముఖ్యమే అన్నారు.వారికి మేము మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో నిపుణులు అయినా డాక్టర్ బెల్లంకొండ మాధవి,డాక్టర్ టి. పవన్ కుమార్,వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బంది,నర్సింగ్ సిబ్బందికి,రోటరీ క్లబ్ ప్రతినిధులు అందరికీ యజ్ఞ హాస్పటల్ యాజమాన్యం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 16న డిహెచ్‌పీఎస్ సర్వ సభ్య సాధారణ సమావేశం

### డిహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు


### సిపిఐ,బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

**బాపట్ల – నవభూమి :** ఈనెల 16వ తేదీ బాపట్ల జిల్లా దళిత హక్కుల పోరాట సమితి సర్వ సభ్య సాధారణ సమావేశం ఉదయం 11 గంటలకు బాపట్లలోని సిపిఐ జిల్లా కార్యాలయం జరుగుతుందని డిహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు,సిపిఐ,బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో డిహెచ్‌పీఎస్ దళితుల పక్షాన నిబద్ధతతో అన్ని జిల్లాల్లో సమితులు ఏర్పాటు చేసుకొని పనిచేస్తుందన్నారు.అర్హులైన ప్రతి దళితుడికి రెండు ఎకరాలు భూమి,ఇంటి స్థలం,ఉపాధి కల్పించాలని నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిర్వీర్యం కాకుండా,హైకోర్టులో,సుప్రీంకోర్టులో జడ్జిల నియామకాలు జరిగే సందర్భంలో రిజర్వేషన్లు పాటించాలని కోరుతుందన్నారు.ప్రతి దళితుడికి రక్షణ చట్టాలను కచ్చితంగా ప్రభుత్వం అమలు చేసే విధంగా డిమాండ్ చేస్తుందన్నారు.ఎప్పటికప్పుడు దళితులను చైతన్య పరుస్తూ, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతుందన్నారు.డిహెచ్‌పీఎస్ జిల్లా సర్వ సభ్య సాధారణ సమావేశానికి దళిత యువతి,యువకులు,దళిత ప్రజలు హాజరుకావాలని,ఈ సమావేశం చాలా ప్రాధాన్యతతో జరుగుతున్నదని మన అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు చేపట్టటానికి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర డిహెచ్‌పీఎస్ నేతలు హాజరవుతున్నారన్నారు.దళిత యువతి,యువకులు,దళిత ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

### రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లే

# ఏపీలో అభివృద్ధి పరుగులు

**అనంతపురం జనవరి 09 నవభూమి** రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు ,జగరాజుపల్లి ,బ్రాహ్మణపల్లి ,పుట్టపర్తి సాయి ఆరామం కళ్యాణ మండపంల్లో ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ కుటుంబ సభ్యుల కుటుంబాలకు చెందిన పలు వివాహా కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాల్లోనే గ్రామాల్లో సిసి రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సొమ్ముతో జగన్ ప్రభుత్వం విలాసవంతమైన కార్యక్రమాలను చేపట్టడం వల్లే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి పోయిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టి ఎక్కిస్తూనే ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న సమర్థుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఈ ఎనిమిది మాసాల్లోనే పెన్షన్ల పెంపుతో పాటు జగన్ పాలనలో




తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, 16వేల టీచర్ పోస్టులను భర్తీ చేసే విధంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో రైతులకు పంట పెట్టుబడి సాయం కింద రూ.20,000 రూపాయలు అన్నదాత సుఖీభవ కింద అందించే కార్యక్రమాన్ని కూడా చేపడుతోందని వెల్లడించారు అంతేకాకుండా ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం కార్యక్రమం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15000 రూపాయలు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. మంచి చేసే కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కొత్త చెరువు ,పుట్టపర్తి ,బుక్క పట్నం టిడిపి మండల కన్వీనర్లు విజయకుమార్ శ్రీనివాసులు ,రామకృష్ణ , సాలెక్క శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, శ్రీ రామ్ నాయక్ ,బొమ్మయ్య, జయప్రకాష్, బేకరీ నాయుడు ,గంగాధర్ నాయుడు, రామారావు ,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 24న గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్

# కార్యాలయం ముందు ధర్నా

- ఉపాధి హామీలో 200 రోజులు పనిదినాలు కల్పించాలి
- పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కూలీలంతా తరలిరావాలి
- ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెబి శ్రీధర్

**బాపట్ల – నవభూమి :** గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ ఫీడర్ రోడ్డులోని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆఫీసు ముందు ఈనెల 24న జరగనున్న ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కూలీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెబి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ఉపాధి హామీలో 200 రోజులు పనిదినాలు కల్పించి,రోజు వేతనం




రూ.700 ఇవ్వాలి,మెటీరియల్ కాంపోనెంటు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. వలసలు ఆపాలని,ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడి ఉపాధి హామీ చట్టం సాధించి కూలీలకు అందుబాటులోకి వచ్చేలా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంఘం ఉద్యమిస్తోందన్నారు.సరి%య%ట్లున ఉపాధి లేక వ్యవసాయ కూలీలు వలస బాట పట్టారన్నారు.ఉపాధి కూలీల చేత చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్లతో,యంత్రాలతో చేయిస్తూ,పేదల కడుపులు కొడుతున్నారు.ఉపాధి హామీ పనులకోసం అధికారులు చుట్టూ తిరిగినా పనులు కల్పించడం లేదన్నారు.చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు చెల్లించడం లేదన్నారు.ఉపాధి కూలీలకు పనులుకల్పించకపోతే ఉపాధి భృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి రూ.12 వేలు ఇవ్వాలన్నారు.పని ప్రదేశాలలో టెంట్లు,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మజ్జిగ ప్యాకెట్లు తప్పనిసరిగా అందజేయాలన్నారు.పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు.మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మామిడి బత్తుల వెంకటేశ్వరరావు,ఖమ్మంపాటి ఎలమంద,బాపట్ల సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగపట్నంలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే వేగేశన,తెదేపా నేతలు




**బాపట్ల - నవభూమి :** దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన నాగపట్నంలోని వేళంగిని పుణ్యక్షేత్రంను ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ,తెదేపా మహిళా టీం ఆదివారం సందర్శించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లం జీవన్,కూచిపూడి జాషువా,మహిళా టీం గత 2024 సంవత్సరం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు అరెస్ట్ అయిన సమయంలో,చంద్రబాబు విడుదల కావడంతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని బాపట్ల ఎమ్మెల్యేగా వేగశన నరేంద్ర వర్మ మొక్కుకొనగా విషయం తెలుసుకొని వారితో పాటు ప్రసిద్ధిగాంచిన వేళంగి మాత గుడిలో మొక్కు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మహిళా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ,కావూరు శ్రీనివాస్ రెడ్డి,నాని,కూచిపూడి ర%ఖ%్లస్సీరాణి,వేమవరపు సుజాత,నజ్మ,లుదియా, ఆనంద్ బాబు,షన్ను,జయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీలో ఇరువురికి స్థానం కల్పించారు







**ప్రకాశంజిల్లా** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ .పార్టీ ఆర్గనైజేషన్ సెక్రెటరీగా కొర్లకుంట జానకి రఘను ప్రకాశం జిల్లా పార్టీయాక్టివ్ సెక్రటరీగా దో మ కాల వెంకటేశ్వర్లను నియమించి ఉన్నారు అని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. వీరిని పలువురు నాయకులు కార్యకర్తలసన్మానించారు

# టీడీపీ యువ నాయకునికి నివాళి

## టీడీపీ యువ కార్యకర్త గోపిదేశి వెంకటరావుఆకస్మిక మృతి

**యర్రగొండపాలెం** మండలం వీరభద్రాపురం గ్రామ టీడీపీ యువ కార్యకర్త గోపిదేశి వెంకటరావు ఆకస్మిక మృతి వార్త తెలుసుకొని వారి భౌతికకాయానికి నివాళులర్పించిన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బోడ చెన్న వీరయ్య , పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) , టీడీపీ నాయకులు నలగాటి ఆత్మ , గ్రామ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీను , వెంకట నారాయణ , తెలుగుయువత వలి , రంజిత్ తదితరులు. నివాళి అర్పించారు





## వన్ స్టేట్ వన్ అసోసియేషన్

# సంపూర్ణ మద్దతు

**బాపట్ల - నవభూమి :** ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సంఘాల మద్దతుతో ఏర్పడబోతున్న వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క ప్రాముఖ్యతను ఎన్నిక ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పాటు యొక్క ఆవశ్యకతను తెలిపి సభ్యులు అందరూ ముక్త కంఠంతో వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ఏర్పాటును స్వాగతించి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.పట్టణంలోని విజయలక్ష్మిపురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో సాదారణ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద ఖర్చులు,జమలు నిల్వలు గురించి తెలిపారన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధిపై సభ్యులుతో చర్చించుకున్న అనంతరం,తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం హైదరాబాద్‌లో ఉండవలసి రావటం వలన అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బాధ్యతలకు రాజీనామా చేసిన సయ్యద్ అఖిల్ స్థానాన్ని భర్తీ చేయుటకు ఎన్నిక జరపాలని నిర్ణయించగా, సభ్యులు అందరూ ఏకగ్రీవంగా సీనియర్ మాజీ సైనికులు షేక్ కరిముల్లాను జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవటం జరిగిందన్నారు.బాపట్ల అసోసియేషన్‌కు ముఖ్య సలహాదారులుగా సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు,షేక్ నిజాముద్దీన్‌లను నియమించమన్నారు.అసోసియేషన్‌లో జరుగు ప్రతి ఆర్థికపరమైన లావాదేవీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అసోసియేషన్ ఆడిట్ అధికారులుగా సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ కృష్ణా రావు,మునిపల్లె శ్రీనివాసరావులను కూడా అందరి సమక్షంలో నియమించుకునట్లు ఎంపీటీసీ తాండ్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,బసీవి రెడ్డి, రుక్మధర రావు,పీట సారథి,గోపీకృష్ణ మాజీ సైనికులు పాల్గొన్నారు.

అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



# 8నెలల్లో 48మందికి 66.62లక్షల సాయం

- 8వ విడుతలో 9మందికి 9లక్షల 30 వేల రూపాయల చెక్కులు అందజేత
- ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి మనసుకు నిదర్శనం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం, ఫిబ్రవరి 09: నవభూమి** గత ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందాలంటే నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి అర్బన్ కార్యాలయంలో ఇవాళ 8వ విడత సీఎంఆర్ చెక్కులు ఆయన పంపిణీ చేశారు. మొత్తం 9మంది లబ్ధిదారులకు 9లక్షల 30వేల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత 8 నెలల్లో 8 విడతల్లో 48మందికి 66.62 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు కష్టం ఉందంటే ఒక క్షణం కూడా ఆలోచించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ వచ్చిన దాఖలాలే కనిపించలేదన్నారు. కూటమి వచ్చాక నెలకు 10 మంది చొప్పున సిఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుతోందన్నారు. దరఖాస్తు చేసుకున్న నెల రోజులకే చెక్కులు వస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. 1వ తేదీన 98% పింఛన్లు ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్నామన్నారు. గతంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేసి అవినీతికి తెర లైపారన్నారు. త్వరలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 200 అన్న క్యాంటీన్లు వచ్చాయని.. త్వరలో మరో 200అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

